## మంత్రి వివేక్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సిపి అనురాధ


మంత్రి వివేక్‌కు పూలమొక్క అందిస్తున్న సిపి అనురాధ

**సిద్దిపేటఅర్బన్, జూన్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం జిల్లా పర్యటను విచ్చేయడంతో సీపీ డాక్టర్ అనురాధ దుబ్బాక మండలం హబ్సీపూర్ చౌరస్తా అంబేద్కర్ సర్కిల్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. మంత్రి వెంట సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలు పూజల హరికృష్ణ,చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 20, ప్రభాతవార్త :** నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమని ప్రావీణ్య సంగారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని రైతులు ఎరువులు విత్తనాలను విత్తన వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు సర్టిఫైడ్, ట్రూత్ ఫుల్ లేబుల్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ప్యాకింగ్ పై, ప్యాకింగ్ తేది, గడువు మూసే తేదీ, పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాల గరిష్ట ధర జిల్లాలో రూ. 901 ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతకంటే ఎక్కువ డబ్బులు చెల్లించొద్దని అన్నారు. బట్ట సంచులతో గాని ,విడిగా విత్తనాలను గాని గ్రామాలలో పర్యటించే దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు.ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు విక్రయిస్తామంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు.


మదూర్ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ రాహుల్‌రాజ్

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చిన్నశంకరంపేట, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధి మదూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను పరిశీలించార. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలకు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తల్లితండ్రులు పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు, బోధన మెరుగుపడటంతో పాటు పాఠశాలలో చేరే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో ఏకరూప దుస్తులు, పుస్తకాలు ప్రతి విద్యార్థికి అందాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పెరుతేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడ ఉపాధ్యాయులు ఆంగ్ల మాద్యమంలో బోధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. విద్యార్థులతో ముచ్చటించి దుస్తులు, పుస్తకాలు అందాయా లేదా అని ఆరా తిశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తిసుకెళ్లగా నిధులు కేటాయించి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పాఠశాలలో బాత్రూంలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, ఉమాకాంత్, జరీనా తదితరులున్నారు.

### భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి...

**చిన్నశంకరంపేట, జూన్ 20,ప్రభాతవార్త:** భూ భారతి చట్టం అమలుతో రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శక్రవారం మండల పరిధి మదూర్‌లో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును ఆయన తనిఖీ చేసి దరఖాస్తులను పరిశీలించారు. గ్రామాల్లో సదస్సులు ముగిశాక దరఖాస్తులను నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు. ఆగస్టు 15లోగా దరఖాస్తులను పరిశీలించి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అటవి, రెవెన్యూ శివారులోని భూసమస్యలను ఉమ్మడి సర్వేను చేపట్టి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తిచేయాలి

### మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త :** మెదక్ పట్టణంలో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా కాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని పైప్‌లైన్ మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేయాలని మాజి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పైప్ లైన్ పనులు తొందరగా పూర్తి చేసి మిషన్ భగీరథ నీళ్ల అందించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో నాలుగు రోజులుగా నీళ్ల సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకరోజు మరమత్తులు ఉన్నాయని చెప్పి నాలుగు రోజులుగా నీళ్ల రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.కేసీఆర్ పాలనలో ఏ రోజు నీళ్ల కష్టాలు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం పై పర్యవేక్షణ కరువైందన్నారు. గతం లో ఐఏఎస్ అధికారి ఈ పథకాన్ని ప్రయావేక్షించే వారని ఇప్పుడు పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. నాలుగు రోజులు అయిన మరమ్మతు పనులు పూర్తి కాకపోవడం పై అధికారుల నిరక్ష్యంల్ల కనిపిస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు కనీసం టాంకర్ ల ద్వారా నీళ్ల సరఫరా చేయలేక పోతున్నారన్నారు. శనివారం వరకు మరమత్తులు పూర్తి చేసి నీళ్ల అందించాలని లేని పక్షంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, పట్టణ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ లు విశ్వం, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, కిషోర్, మాయ మల్లేశం , పట్టణ కో కన్వీనర్ లు లింగా రెడ్డి, జుబేర్ నాయకులు ప్రభు రెడ్డి, మధు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

### -మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్

**అల్లాదుర్గం, జూన్ 20, ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం సిఐ రేణుకరెడ్డితో కలిసి సైబర్ నేరాలపై డిఎస్‌పి ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర నేరాలకు గురయితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. తమ సెల్ ఫోన్‌లకు వచ్చే లింక్‌లను ఓపెన్ చేయరాదని, సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేయరాదని, లోన్ యాప్‌ల ద్వారా రుణాల తీసుకోవద్దని, అపరిచితులకు తమ బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డు వివరాలు, టివివి టిపి నంబర్లు ఎట్టి పరిస్థితుల్లోను పంచుకోవద్దన్నారు. సైబర్ నేరాల అవగాహన పోస్టర్లను మండలంలోని ఆయా గ్రామాల్లో అతికించారు.


సైబర్ నేరాల పోస్టర్ అతికిస్తున్న అధికారులు

# హామీలను నెరవేరుస్తున్నాం

### పేదలను ఆదుకోవడమే లక్ష్యం... అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం... మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేకున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో దశల వారీగా నెరవేరుస్తూ పేదలను ఆదుకోవడానికి సర్కారు ప్రజాపాలన కొనసాగిస్తుందని రాష్ట్ర కార్మిక, భూగర్భగనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం 2వ విడత 2840 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి సర్కారు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.గూడు అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ హయాంలో గరీబీహటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు పథకాలు తీసుకవచ్చిందని గుర్తు చేశారు. 12 ఏళ్ల క్రితమే ఇందిరమ్మ పేరుతో ఇల్లు ఇచ్చామన్నారు. ప్రజల ఆలోచన మేరకు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ప్రతి లబ్దిదారునికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అదనంగా మనో రూ. లక్ష అందిస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధలన మేరకు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా అదనంగా మరిన్ని ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించడానికి సర్కారు రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలో రూ.200 కోట్లతో ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించడానికి సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు. లక్షా 70 కోట్ల విదేశీ పెట్టుబడుల రాబోతున్నాయని, దీంతో యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు రైతుభరోసా అందించడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమన్నారు. జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్ రియాజ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, కాంగ్రెస్‌పార్టీ సిద్దిపేట నియోజక వర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), ఆర్టీఏ సభ్యులు డాక్టర్ సూర్యచంద్రవర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి వివేక్

# గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య

### 78 మంది దరఖాస్తుల స్వీకరణ... లక్కీడ్రా ద్వారా 49 మంది ఎంపిక... మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


విద్యార్థుల ప్రవేశాల కోసం లాటరీ తీస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త :** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు మెండుగా ఉన్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా 2025-26 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు 3, 5, 8, తరగతులలో ప్రవేశాలకు కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో లక్కీడ్రా తీసి సీట్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాలకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ చిన్నారులతో లాటరీ తీయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య భవిష్యత్తులో ఉన్నత విద్యకు పునాదులు వేస్తుందని ఎంపికైన విద్యార్థులకు గొప్ప వరంగాపేర్కొన్నారు. మూడో తరగతి యందు 27 మంది దరఖాస్తు చేసుకోగా 25 మంది ఎంపికయ్యారని, ఐదవ తరగతిలో 38 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది ఎంపికయ్యారని, ఎనిమిదో తరగతిలో 13 మంది దరఖాస్తు చేసుకోగా 12 మందిని ఎంపిక చేయడ జరిగిందన్నారు. ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఎంపికకాని విద్యార్థులు నిరాశ చెందకుండా కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన విద్యా బోధన జరుగుతుందని, అందులో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.


ధృవపత్రాలు లేని పాఠశాల బస్సును సీజ్ చేసిన పోలీసులు

## ధృవపత్రాలు లేని స్కూల్ బస్సులు సీజ్

**అల్లాదుర్గం, జూన్ 20, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రయివేటు పాఠశాలల బస్సులను శుక్రవారం పోలీసులు, మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్‌లు తనిఖీలు నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 3 పాఠశాలల బస్సులను అధికారులు సీజ్ చేసినట్లు ఎస్ఐ శంకర్, మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఏఎం వీణ శ్రీనివాస్‌లు తెలిపారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకండా విద్యార్థులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు. బస్సులకు సంబంధించి ఫిట్నెస్, ఇన్సురెన్స్ తదితర పత్రాలు అందుబాటులో ఉంచుకుని వాహనాలను రోడ్డెక్కించాలని సూచించారు.

## జిల్లాలో రైతుల ఖాతాలలో రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 20 ప్రభాతవార్త:** రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు సంగారెడ్డి జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2025 సీజన్‌కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున..రూ. 116.32. కోట్ల..పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17 వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 74894 మంది రైతుల ఖాతాలలో ..రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారు. ఐదు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 312879 మంది రైతుల ఖాతాలలో రూ.298.43 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## డ్వాక్రా రుణాల గోల్‌మాల్‌లో సిసి సస్పెన్షన్

### పొడిచన్నపల్లిలో రూ.39 లక్షలు స్వాహా... బ్యాంకు అధికారులపై చర్యలు కరువు

**పాపన్నపేట, జూన్ 20, ప్రభాతవార్త :** సంఘాల నిధులు స్వాహా శీర్షికన గతంలో పత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు నెల రోజులకు పైగా విచారణ జరిపారు. మహిళా సంఘాలకు సంబంధించి రూ.39,92,141 నిధులను వీఓఏ పద్మ స్వాహా చేసినట్లు తేల్చారు. విధుల్లో నిరక్ష్యంల్ల వహించిన సీసీ సాయిలును సస్పెండ్ చేస్తూ డీఆర్డీఓ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఈ గోల్మాల్లో బ్యాంకు అధికారుల పాత్ర సైతం ఉన్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ ఇంత వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పాపన్నపేట మండలం పొడిచన్నపల్లిలో జరిగిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో 39 గ్రూపులు ఉన్నాయి. యూకో బ్యాంకు ద్వార రుణాలు ఇస్తున్నారు. ఇందులో గ్రామసంఘం, బ్యాంకు ద్వారా రెండు రకాల రుణాలు పొందవచ్చు. అయితే గ్రామ సంఘం నుంచి తీసుకునే రుణాలు ఆధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి సంతకాలతో తీర్మానం చేసి రుణాలు తీసుకోవాలి. ఇవి మొదట గ్రూపు అకౌంట్లో, ఆ తర్వాత సభ్యులకు రుణాలు మండలం పొడిచన్నపల్లిలో జరిగిని సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామంలో 39 గ్రూపులు ఉన్నాయి. యూకో బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఇందులో గ్రామసంఘం, బ్యాంకు ద్వారా రెండు రకాల రుణాలు పొందవచ్చు. అయితే గ్రామసంఘం నుంచి తీసుకునే రుణాలు ఆధ్యక్షురాలు,కార్యదర్శి, కోశాధికారి సంతకాలతో తీర్మానం చేసి రుణాలు తీసుకోవాలి. ఇవి మొదట గ్రూపు అకౌంట్లో, ఆ తర్వాత సభ్యులకు రుణాలు పంపిణీ చేయాలి. కానీ వారి సంతకాలను పోర్జరి చేసి, సభ్యులకు తెలియకుండా గ్రామ వీఓఏ పద్మ రూ. 26.50 లక్షలు సొంత అకౌంట్లోకి మళ్లించుకున్నట్లు డిపిఎం ప్రకాష్ తెలిపారు. అయితే ఇందులో అప్పటి బ్యాంకు అధికారుల పాత్ర ఉన్నట్లు తెలిసింది. అలాగే బ్యాంకు నుంచి మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చే రుణాలు సైతం నేరుగా పిఓఏ అకౌంట్లో జమ ఆయినట్లు తెలిసింది. ఇవి సుమారు రూ.13.40 లక్షల వరకు ఉన్నట్లు తేలింది. అయితే వీఓఏ ఈ విషయాలు బయలు పడకుండా దొంగ రశీదులు, తీర్మానాలు, సంతకాల ఫోర్జరి చేసి, రికార్డులు నిర్వహించినట్లు సమాచారం. సీసీ నిరక్ష్యంవల్ల ఈ అవినీతి భాగోతం బయట పడలేదని భావించిన అధికారులు సిసి సాయిలుపై సస్పెన్షన్ వేటు వేశారు. కాగా మహిళా సభ్యుల వ్యక్తిగత ఆకౌంట్లోకి వేయాల్సిన రుణాలను, అప్పటి బ్యాంకు అధికారి, వీఓఏతో కుమ్మక్కయి ఆమె సొంత అకౌంట్లోకి మళ్లించారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయమై బ్యాంకు అధికారులు సైతం శాఖాపరమైన విచారణ జరుపుతున్నట్లు సమాచారం. సుమారు 35 రోజుల దాటినా వారి విచారణ కొలిక్కి రాకపోవడం గమనార్హం.


మాయికోడ్‌లో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను నరికేస్తున్న దృశ్యం

## నాడు మొక్కలు నాటారు.. నేడు చెట్లను నరికేస్తున్నారు

**మనూర్, జూన్ 20, ప్రభాతవార్త:** రోడ్డుకు ఇరువైపులా పచ్చదనంలో శోభిల్లాలని గత ప్రభుత్వం హరితహారం పథకంలో మొక్కలు నాటితే నేడు చెట్లుగాపెరిగిన నాటి మొక్కలను నరికేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని చెప్పడం అతిశయోక్తి కాదు. మండల పరిధిలోని మాయికోడ్ గ్రామంతో పాటు రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలు నేడు చెట్లుగా మారి బాటసారులకు నీడను కల్పిస్తుంటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నాయి. గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయన్న నెపంలో అధికారులు ప్రకృతిని కనువిందులు చేస్తున్న చెట్లను నరికేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాడు మొక్కలు నాటటం ఎందుకు నేడు చెట్లను నరికేయడం దేనికని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు నాటే తరుణంలోనే ముందస్తు జాగ్రత్తలు గ్రహిస్తే పచ్చగా పెరిగిన చెట్లను నరికేసే అవసరం ఉండేది కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నాడు మొక్కలు నాటేందుకు, నేడు చెట్లను నరికేందుకు ప్రభుత్వ ఆదాయం వృధా చేయడం కాదా అని ప్రజలు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## యాంటీ డ్రగ్ యాక్షన్ కమిటీ సమావేశం

**సంగారెడ్డి టౌన్, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత డ్రగ్స్ బారినపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంగారెడ్డి ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్‌పి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ యాక్షన్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆర్‌డిఓ హాజరై మాట్లాడుతూ ఈ నెల 20వ తారీఖు నుంచి 26వ తేదీ వరకు డ్రగ్స్ నివారణ వారంగా నిర్వహిస్తున్నట్లు, నిత్యం ఒక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ నిషేదం అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, తహసీల్దార్, జిల్లా ఇంటర్ మీడియా అధికారి, మహిళా సంక్షేమ అధికారి, మహిళా పోలీసుల విభాగం అధికారి పాల్గొన్నారు.


ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తితో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

## ఎండు గంజాయి పట్టివేత

**మునిపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :** ఆటోలో అక్రమంగా ఎండు గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని మండల పరిధిలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్లకు చెందిన సఫీఅలీ బీదర్ నుంచి హైదరాబాదుకు ఎండు గంజాయిని ఆటోలో తరలిస్తున్నాడని నమమదగిన సమాచారంతో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ గాంధీనాయక్ అధ్వర్యంలో,ఎఈఎస్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ అధికారులు శుక్రవారం సాయంత్రం వహనాలు తనిఖీ చేయగా సఫీ అలీ ఆటోలో 380 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైనట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ డివిజన్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అతని నుండి గంజాయితో పాటు ఆటో, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు. దాడిలో సిబ్బంది యాదయ్య, హలీం, కరీమా, మల్కయ్య, రామారావులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**వర్గల్, జూన్ 20 (ప్రభాతవార్త):** వివాహిత అదృశ్యమైన సంఘటన వర్గల్ మండలం వేలూరు గ్రామంలో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం... మేడ్చల్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన దుండిగళ్ల సుప్రియ(20)ను వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన గాయి మహేష్(25)తో నెల రోజుల క్రితం వివాహం జరిగింది. కాగా 19వ తేదీ గురువారం రాత్రి 9 గంటలకు భోజనం చేసి పడుకోగా రాత్రి 11 గంటలకు మహేష్ నిద్రలేచి చూడగా సుప్రియ కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో సుప్రియ తల్లి లక్ష్మికి సమాచారం అందించగా గౌరారం పోలీసులను ఆశ్రయించి కూతురు అదృశ్యమైందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 270 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జహీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని చిరాగ్‌పల్లి పోలీసులు పోలీసు ఠాణా పరిధిలోని మాడ్గి గ్రామ శివారులోని చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పట్టుకున్నారు. చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా ఎస్ఐ రాజేంద్రరెడ్డి కథనం ప్రకారం...జిల్లాలోని పటాన్ చెరు, హైదరాబాద్ నుంచి ప్రజల నుంచి కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన కపిల్, సంతోష్, విశాల్‌లు రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలోని సోలాపూర్ వైపు ఎలాంటి పత్రలు లేకుండా తరలిస్తున్న లారీ (కెఎ 56-7954)ని పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నామన్నారు. అదుపులోకి తీసుకున్న 278 క్వింటాళ్ల రేషన్ బియ్యం ధర 8లక్షల 89వేల 600వందల రూపాయలు ఉంటుందని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు.


రేషన్ బియ్యంను తరలిస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

## 'ఏకాపద్మ స్మారక పురస్కారాల ప్రదానోత్సవ' సభ



పురస్కారాలు ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** 'ఏకాపద్మ స్మారక పురస్కారాల ప్రదానోత్సవ' సభ శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో కిరణ్ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు లంకా వెంకటసుబ్రహ్మణ్యం, కార్యదర్శి భాను ఆధ్వర్యంలో జరిగింది. అవంతి డిగ్రీ పీజీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ దంతుర్తి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సభకు అతిథులుగా నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్, ఆచార్య చాణక్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి.రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యంలు హాజరై ఈ పురస్కారాన్ని ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణలు ముదావత్ కిషన్‌కు అందించి గౌరవించారు. కార్యక్రమంలో సాహితికిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, పద్మా ఆప్టికల్స్ అధినేత ఏకా నాగరాజు రామ్మోహనరావు, ఏకా వేంకట ధర్మసంవర్ధని తదితరులు పాల్గొన్నారు.

### దళితులకు, మాలలకు రేవంత్ సర్కార్ సముచిత స్థానం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో దళితులకు, మాలలకు మంత్రివర్గంలో సముచిత స్థానం లభించిందని దళిత హక్కుల రక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు బి మంగ, తెలంగాణ మాల మహానాడు సాధన సమితి అధ్యక్షుడు ఎన్ మల్లేష్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి సత్కరించారు. కార్యక్రమంలలో సంఘం ప్రతినిధులు రమేశ్, లక్ష్మణ్, నాగేల్లి కృష్ణ, ఉత్తం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందేలా కృషి చేయాలని సంఘం బాధ్యులకు మంత్రి సూచించారు.

## రైతు భరోసా గడువును పెంచాలి : సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా గడువును పెంచాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి తక్కువ గడువు ఇవ్వటం, దరఖాస్తు చేసుకోవటానికి గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది రైతులు దరఖాస్తు చేసుకోలేక పోయారని అన్నారు. దరఖాస్తు గడువు పెంచి, అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు రోజుల క్రితం పథకాన్ని ప్రకటించి, దరఖాస్తులో సంబంధిత పత్రాలు సరిగా లేవనే వంకతో అనేక మంది రైతులను అనర్హులుగా తిరస్కరించటం విచారకరమని అన్నారు. దరఖాస్తుకు సంబంధించిన పత్రాలు సమకూర్చుకోవటానికి సమయం పడుతుందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవటానికి సర్వర్ సమస్యలు కూడా తలెత్తుతూ ఉంటాయి కాబట్టి, సమస్యలను దృష్టిలో పెట్టుకుని, మరో వారం రోజులు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి రానున్న వైభవ్‌నగర్ పార్కు

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



పార్కును సందర్శించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** వైభవ్‌నగర్ పార్కు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డితో కలసి ఆయన పార్కును సందర్శించి, అక్కడ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కు పనులు ఇప్పటికే తుది దశలో ఉన్నాయని, కొద్ది రోజుల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. మిగిలిన పనులను కూడా వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏయీ మనీషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

### నకిలీ ఐడీ కార్డులతో నలుగురు వ్యక్తుల చొరబాటు

**కంటోన్మెంట్, జూన్ 20 ప్రభాతవార్త:** ఆర్మీ కళాశాల నకిలీ ఐడీ కార్డులతో సికింద్రాబాద్ ఏఓసి సెంటర్, ఆర్మీ రహస్య ప్రాంతాల్లో నలుగురు వ్యక్తులు చొరబడి ఫొటోలు, విడి యోలు తీసుకోవడంతో ఆర్మీ అధికారులు వారిని అదుపు లోకి తీసుకొని తిరుమలగిరి పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ నాగయ్య తెలిపిన వవిరాల ప్రకారం ఆర్మీ రహ స్య ప్రాంతంలో ఫొటోలు, విడియోలు తీస్తుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న సెక్యురిటీ అధికారి వారిని ప్రశ్నించ గా సరైన సమాదానంచెప్పలేదు. ఆర్మీ ప్రాంతంలో కీలక సమాచారంపై ఫొటోలు, విడియోలు తీససుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యావి. దీంతో ఎయిర్‌ఫోర్స్ ఇంటలీజెంట్స్ అధికారులు వారిని పట్టుకొని వివిధ కోణాల్లో విచారించి తిరుమలగిరి పోలీసులకు అప్పగించారు. లెఫ్టినెంట్ కల్నల్ ఫిర్యాదు మేరకు తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో రాఖేశ్ కుమార్, అశీష్‌కుమార్, అలియా అప్షి, నగ్మ బా నులను పోలీసులకు అప్పగిం చారు. జాతీయ భద్రదా అంశంకు సంబంధించిన కోణంలో వారిపై 329, 319,340 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### భార్య మరణించిందనే బాధతో భర్త ఆత్మహత్య

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రెండు నెలల క్రితం భార్య చనిపోవటంతో డిప్రెషన్‌కు లోనై, భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జ్యోతి నగర్‌లో నివసించే కే.యాదగిరి (62) సివిల్ సప్లై ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేసి, గత సంవత్సరం డిసెంబర్‌లో రిటైర్ అయ్యారు. రెండు నెలల క్రితం యాదగిరి భార్య మరణించటంతో మానసికంగా కృంగి పోతున్న యాదగిరిని, అతని కుమారుడు దినేష్ తండ్రిని హాస్పటల్‌కు తీసుకువెళ్లి చూపించి, మందులు వాడుతున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాదగిరి సీలింగ్ రాడ్‌కు ఉరి వేసుకున్నారు. ఇది గమనించిన దినేష్ భయంతో పెద్దగా అరవటంతో స్థానికులు వచ్చి, యాదగిరిని క్రిందకు దింపగా అప్పటికే మృతి చెందాడు. తల్లి మరణంతోనే డిప్రెషన్‌కు లోనై తన తండ్రి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని భావిస్తున్నామని దినేష్ పేర్కొన్నాడు. దినేష్ ఇచ్చిన ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మరమ్మతులపై ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వండి

**-విద్యుత్ అధికారులకు సిఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశం**

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతుల సమాచారం వినియోగదారులకు ఒక రోజు ముందుగా ఖచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ నెట్‌వర్క్ నిర్వహణ, మరమ్మతుల కోసం సరఫరా నిలిపివేస్తున్నట్టు వినియోగదారునికి ముందస్తుగా తప్పనిసరిగా తెలియజేయాలని అలా చేయకపోవడం వల్ల వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. శుక్రవారం ఉదయం ఉన్నత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో విద్యుత్ మరమ్మతుల సమాచారం వినియోగదారులకు చెర వేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలంటూ సూచించారు. వర్ష కాలంలో వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడంలో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ సమాచారం ఆయా ప్రాంతాల్లోని ప్రతి వినియోగదారుడికి చెర వేసేలా పత్రికా ప్రకటనలు, వినియోగదారుల మొబైల్ ఫోన్లకు రూపంలో సమాచారం అందించాలని సూచించారు. ప్రధానంగా బస్తిలు, కాలనీలలో ఆటో/బైక్ ల ద్వారా సిబ్బంది తో టామ్‌టామ్ (మైక్ లో ప్రకటన) నిర్వహించాలన్నారు. గేటెడ్ కమ్యూనిటీస్, కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులతో రూపొందించిన ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల్లో సైతం మరమ్మతుల సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు. చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు తమ తమ పరిధిలో నిర్వహిస్తున్న మరమ్మతు పనుల షెడ్యూల్ ను పరిశీలించడంతో పాటు తనిఖీ చేయాలన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా స్వీయ భద్రతా చర్యలు పాటించేలా చూడాలి. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తి చేయాలని, షెడ్యూల్ సమయ పాలనను తూచా తప్పకుండ పాటించాలన్నారు.

## కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ధర్నా



ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ధర్నా నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ అనుబంధ ఐఐటి బాసర హౌజ్‌కీపింగ్ కార్మికులు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన నిరసన వ్యక్తం చేశారు. బిఎంఎస్ ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యులు కె.వి.రాధాకృష్ణ, రాష్ట్ర బిఎంఎస్ వర్కింగ్ కమిటీ సభ్యులు వెంకటేశం, ఎ.శంకర్, మైగ్రేట్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు రంగారావు, హైదరాబాద్ నగర బిఎంఎస్ అధ్యక్షుడు టి.కృష్ణ, బిఎంఎస్ సీనియర్ నాయకులు సామా బాల్‌రెడ్డి, బాసర ఐఐఐటి సంఘం ప్రతినిధులు అజయ్, రాములు పాల్గొన్నారు. కె.వి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్ 11న కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో కార్మికులు, కాంట్రాక్ట్, ఐఐఐటి అధికారుల సమక్షంలో చర్చల ఫలితంగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలు గడుస్తున్నా పరిష్కారం కాకపోవడంతో చివరగా నిరసన తెలపడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాలుగా పెరిగిన జీతాలు ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని, రెండు నెలల కింద చర్చల అనంతరం హామీ ఇచ్చిన విధంగా వెంటనే అమలు చేయాలని, అలాగే డైలీ లేబర్ 25 మందికి అదిలాబాద్ జిల్లా కలెక్టర్ జారీ చేసిన విధంగా జీవో 71 ప్రకారం ఇస్తామని చెప్పి నేటికి అంగీకరించలేదని, వెంటనే అమలు చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్‌కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పే స్లిప్పులను నాలుగు సంవత్సరాలవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాలను కార్మిక శాఖ ఉన్నతాధికారులకు అందించారు.

## గొందళి సమాజ్ సంఘంను బిసి జాబితాలో చేర్చండి

**-బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు వినతి పత్రం అందజేసిన ఏక్నాథ్ దున్గే**

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 20, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే వారి సంఘం సభ్యులు గొందలి సంఘం కళాకారులతో ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను గొందళి సమాజ్ సంఘంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం పడుతున్న ఇబ్బందులను బీసీ కమిషన్ ముందు గొందళి సంఘం కళాకారులతో వివరంగా ఆటపాటలతో చూపించిన గొందళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాద్ దున్గే ఇప్పుడిప్పుడే తమ పిల్లలుపై చదువులు చదువుతున్నారని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చడం వల్ల వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు, కులం సంఘం, భవనాలు తదితర సర్టిఫికెట్లు ప్రభుత్వ నుండి అందుతాయని రాష్ట్ర ప్రభుత్వం తమ విన్నపమును దృష్టిలో పెట్టుకొని తమ కులమును బీసీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు, తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందుకు స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమజ్ సంఘం సభ్యులు, కళాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు సహకరించాలి : ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ



**అఫ్జల్‌గంజ్, జూన్ 20ప్రభాతవార్త:** రాబోయే బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజలు, నిర్వాహకులుశాంతి భద్రతలను కాపాడేందుకుగాను పోలీసులకు సహకరించాలని కామాటిపురా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకోరారు. ఈ సందర్భంగా స్వామి వివేకనంద నగర్ మాదిగ అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఎంపి సదానంద్, జాయింట్ సెక్రటరీ మాగి ప్రభాకర్, పి.మహేందర్‌లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతకంగా ప్రజలు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జూలై 1వతేదిన అమ్మవారి ఉత్సవాలు, 6వ తేది గొల్కొండ కోటకు కనకదుర్గమ్మ దేవాలయం నుంచి ఎంపి భీష్మాఆధ్వర్యంలో అమ్మవారి శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు సదానంద్ సిఐకివిన్నవించారు. అంతేకాకుండా జూలై 20,21వ తేదిన అమ్మవారి బోనాల జాతర ఎస్.వి.నగర్ కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో జరుగుతుందని విన్నవించారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో మాజీ సర్పంచ్ సునీతా అరెస్టు

**నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త :** గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సునీతా రాజ్ కుమార్‌ను పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో శుక్రవారం నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. ఆమెపై సర్పంచ్‌గా చేసిన సమయంలో పంచాయతీకి చెందిన రూ.2,02,30,885ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. డిపిఓ ఫిర్యాదు మేరకు, హైదరాబాద్ గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు దుర్వినియోగమైన మొత్తంలో రూ.23,68,618ను తిరిగి చెల్లించినా, పబ్లిక్ సర్వెంట్‌గా ఉంటూ నమ్మకద్రోహం, మోసానికి పాల్పడడం వలన తెలంగాణ లోకాయుక్త ఆదేశాల మేరకు క్రైమ్ నెంబర్ 853/2025లో 409,420 కింద క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అధికారుల విచారణలో నివేదికలు, చలాన్లు, బాధితురాలి లిఖిత పత్రాలు వంటి ఆధారాలు లభించాయి. పోలీసులు మాజీ సర్పంచ్ సునీతను అరెస్టు చేసి న్యాస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో ఇతురుల పాత్రపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## కట్టమైసమ్మ దేవాలయంలో వార్షిక మహోత్సవాలు



శ్రీకట్టమైసమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త ఉరిటి వెంకట్రావు దంపతులు

**శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ పీజేఆర్ స్టేడియం సమీపంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి 11 వ వార్షిక మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త, చైర్మన్ ఉరిటి వెంకట్రావు, వసుంధర దేవి సతీసమేతంగా అమ్మవారికి కుంకుమార్చనలు, యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి పంచామృత అభిషేకం, గణపతిపూజ, పుణ్యాహవచనం, నవగ్రహ మండపారాధన, చండీ హావనము, కుంకుమార్చనలు జరిపారు. స్థానిక పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ఆయా కాలనీ వాసులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఛైర్మన్ ఉరిటి వెంకట్రావు మాట్లాడుతూ.. పదకొండు ఏళ్ల నుంచి శ్రీకట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన సమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బండి సత్తయ్య ముదిరాజ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



నల్లవాగు శ్మశాన వాటికలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్

**చార్మినార్, జూన్ 20 ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయణగుట్ట నల్లవాగు హిందూ శ్మశాన వాటికలో ఐదు లక్షల, యాభై వేల రూపాయల నిధులతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్ కాంగ్రెస్ ఓబిసి సెల్ నగర ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫెరోజ్, సాయినాథ్, సాయిలు, ప్రదీప్, ధనరాజ్, జయమ్మలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన తర్వాతనే పరిశీలించాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ**



ప్రసంగిస్తున్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

**హైదరాబాద్ జూన్ 20 ప్రభాతవార్త:** ఆంధ్ర అన్ని ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన తర్వాతనే అనుమతులను పరిశీలించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం కాచిగూడలోని అభినందన గ్రాండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరివాహక ప్రాంత సహజ న్యాయ హక్కులు పరిరక్షి ంచడంతో పాటు . విభజన చట్టం ప్రకారం, గత శతాబ్దంగా కోల్పోయిన నీటి అవకాశాలు, భౌగోళిక ప్రాంతాలకు పరిహారంగా జాతీయ హోదా ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అదే విధంగా పోలవరం 2500 టిఎంసిల కేటాయింపు కారణంగా కోల్పోతున్న గోదావరి నీటికీ పరిహారంగా అంగీకరించిన విధంగా ట్రిబునల్ తీర్పు ప్రకారం కృష్ణ ద్వారా నిష్పత్తి ప్రకారం 112 టీఎంసీలు సాగర్ ద్వారా అదనంగా రావలసిన 48 టీఎంసీల తెలంగాణ కేటాయింపులు ప్రాసెస్ పూర్తయిన తర్వాతనే కేటాయింపులు జరపాలని డిమాండ్ చేసారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం తన ప్రసంగంలో గోదావరిపై 1000, కృష్ణ పై 500 టీఎంసీల కేటాయింపు తర్వాత మిగతాదంతా మీరు తీసుకోపోవచ్చనే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం తెలియజేస్తూ ఆయన వైఖరి పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలపై సమగ్ర అవగాహనకు ప్రయత్నించనంతవరకు పాలకులు రాజీ పడటాలు, దోపిడీలకు గురికావడం జరుగుతూనే ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని గత శతాబ్దం నుండి ఉపయోగపడాల్సిన గోదావరి, కృష్ణ నదులకు అడుగడుగునా అడ్డుకుంటున్న ఆంధ్ర పాలకులు గతంలోని 1956 కు ముందే అన్ని అనుమతులు, కేటాయింపులు వచ్చిన 9 ప్రాజెక్టులను ఆనాడే రద్దు చేయించిన మోసం అనుభవంతో ఇప్పుడు కూడా కొనసాగిస్తామంటే కుదరదని ఆయన హెచ్చరించారు. సమైక్య రాష్ట్రంలో, ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు, నీటి పూర్తి వినియోగం లేకుండా చేసి ఈరోజు వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అడ్డుకొని సముద్రంలోకి పోయే నీళ్లనే తీసుకుంటామనే మరో మోసపూరిత ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన సమయం అని ఆయన పేర్కొన్నారు. దక్షిణ గంగగా పేరు ఉన్న ఈ గంగను మాయ చేసి గోదావరిగా విజయవంతంగా మాయ చేసి ఆనవాళ్లను సైతం రూపుమాపిన మాయగల మాటలపై ప్రజలంతా అప్రమత్తం కావాల్సిందేనని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కోలా జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలుగు జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణ

**-హాస్య అవధాని శంకర నారాయణ**



ప్రసంగిస్తున్న హాస్య3 అవధాని శంకర నారాయణ

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** 'మా కొద్దీ తెల్లదొర తనమూ ఓ దేవా గీతం' తో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ను గడగడలాడించిన గరిమెళ్ళ సత్యనారాయణ తొలి తెలుగు జాతీయ కవి అని ప్రముఖ జర్నలిస్ట్ హాస్య అవధాని శంకర నారాయణ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా గరిమెళ్ళ సత్యనారాయణ యాది లో పేరిట సంస్మరణ సమావేశం అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శంకర నారాయణ పాల్గొని మాట్లాడుతూ గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం లోని కుగ్రామం లో పుట్టి తన గీతలు ద్వారా ప్రసిద్ధి పొందారని అన్నారు. నాటి పాలకులకు గరిమెళ్ళ రచించిన దేశభక్తి గీతల వల్ల తమ పై ప్రజలు తిరుగుబాటు చేస్తారన్న భయం కలిగి ఆయనకు జైలు శిక్ష వేశారని వివరించారు. పాటల వల్ల జైలుకు వెళ్లిన తొలి కవి గరిమెళ్ళ అని అన్నారు. గాంధీ కోరిక మేర దళితులపై వివక్షతకు వ్యతిరేకంగా పాటలు రాసి పాడి ప్రచారం చేసారన్నారు. జానపద త్యాగయ్యగా పేరు గడించిన గరిమెళ్ళ చివరి రోజుల్లో జర్నలిస్ట్ వృత్తిని ఎంచుకుని నిజాయితీ నిబద్ధత తో పని చేస్తూ నిరుపేద గా మరణించటం బాధాకరం అని శంకర నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై వంశీ రామరాజు. కథక్ కళాక్షేత్ర అధినేత నిర్వాహకుడు కథక్ అంజిబాబు, మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అండగా నిలవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్




మోండా మార్కెట్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణష్, కాంగ్రెస్ నాయకురాలు వైష్ణవి యాదవ్

**అడ్డగుట్ట, జూన్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు వారికి తగిన సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ పిలుపునిచ్చారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ వీధిలోని పరోప కారిణి బాలికల హై స్కూల్‌లో ఏర్పాటు చేససిన ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శ్రీగణేష్ పాల్గొని అందజేశారు. నోటు పుస్తకాల పంపిణీకి సహకరిస్తున్న వైష్ణవి యాదవ్‌ను ఆదర్శంగా తీసుకొని మరి కొందరు ముందుకు వచ్చి ప్రజా సేవలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొట్టు రాజు, నాగేశ్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్, ఎస్.వెంకటేశ్, మురళీ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## పాతబస్తీలో మొహర్రంకు అన్ని ఏర్పాట్లు చేయాలి




జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ బిజెపి మైనార్టీ నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

**చార్మినార్, జూన్ 20 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో మొహర్రం పండుగ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బక్రీ శుక్రవారం జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. జూలై నెల 6వ తేదీన మొహర్రం పండుగ జరగనున్నందున పాతనగరంలోని అలావా బిబి డబీర్‌పురతో పాటు అషూర్‌ఖానాలు వద్ద తాత్కాలికంగా షెడ్లు, రహదారులు, వీధి దీపాలు, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయటంతో పాటు పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి లెటర్ ప్యాడ్‌తో కూడిన వినతి పత్రం ద్వారా జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా పాతబస్తీలో ఇబ్బందులు లేకుండ ఉండేలా వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాలు అందజేయటం జరిగిందని తెలిపారు.

## నార్సింగిలో డ్రైఫ్రైడేను నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పూల తొట్టీలలోని పాత నీటిని తొలగిస్తున్న దృశ్యం

**నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో "డ్రైఫ్రైడే" కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది నిర్వహించారు. వంద రోజుల ప్రణాలికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జరిపినట్లు సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని, ప్రజలందరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వరదనీరు, చెత్త నిలువ ఉంటే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. ఈ దోమలు ఎక్కువగా పూల తొట్టెలు, పాత టైర్లు, డ్రమ్ములు, రేకులు, వాడకుండా పెట్టిన కుండలలో ఉత్పత్తి అవుతాయని, అలాంటివి మన ఇంట్లో ఉంటే శుభ్రం చేసి పెట్టాలన్నారు. ఇళ్లు, ఇంటి పరిసరాలు, రోడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలోని చెత్తను రోడ్లపై వేయవద్దని సూచించారు. ప్రతీ రోజు ఇళ్ల ముందుకు వచ్చే ఆటోల్లోనే చెత్తను వేసి పరిశుభ్రతను ప్రజలంతా కాపాడాలని కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలు సాధికారిత దిశగా పయనించాలి

**-జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్**

**శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త.** మహిళలు ఆర్థిక స్వావలంబన, సాధికారిత దిశగా పయనించాలని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తారానగర్ మహిళా భవన్‌లో జనశిక్షణ సంస్థాన్ రంగారెడ్డిజిల్లా ఆధ్వర్యంలో 40 మందిబ్యాచ్ మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సంస్థ డైరెక్టర్ రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. దైనందిన జీవితంలో కుటుంబానికి ఆధారంగా మహిళలు ఎంతగానో కష్టించి పనిచేస్తున్నారని, మహిళలు వృత్తి విద్యాకోర్సులలో శిక్షణపొంది స్వయం ఉపాధి పొందాలన్నారు. జనశిక్షణ సంస్థాన్ ద్వారా ఎందరో మహిళలకు వృత్తి విద్యాకోర్సులల్లో శిక్షణ ఇవ్వడం, వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న, వార్డు మెంబర్ కవిత, ట్రైనింగ్ ఇనస్ట్రక్టర్ విజయలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

## మాదిగల హక్కుల పరిరక్షణ మందకృష్ణతోనే సాధ్యం : సురేందర్



మందకృష్ణమాదిగను సత్కరిస్తున్న భెల్ ఎస్‌సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.సురేందర్, దేవేంద్రప్రసాద్ తదితరులు

**శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త** మాదిగల హక్కుల పరిరక్షణ యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగతోనే సాధ్యమవుతుందని తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం భెల్ అధ్యక్షులు జి.సురేందర్ అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును పొందిన సందర్భంగా ఆయన నివాసంలో భెల్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు సురేందర్, తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దేవేంద్రప్రసాద్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగస్తుల సమస్యలను మందకృష్ణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. మాదిగల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మంద కృష్ణమాదిగ ప్రతిష్టాత్మకమైన కేంద్రప్రభుత్వ పద్మశ్రీ అవార్డును అందుకోవడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని మాదిగల హక్కుల పరిరక్షణకు మంద కృష్ణ మాదిగ దిశనిర్థేశమే శిరోధార్యమన్నారు. కార్యక్ర మంలో భెల్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### నూతన ఈఓకు సన్మానం



బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఈఓను సన్మానించిన మాజీ పాలక మండలి సభ్యులు

**సంజీరెడ్డి నగ్, జూన్ 20 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నూతన ఈఓగా పదవి బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిససి శాలువాతో సన్మానించిన మాజీ పాలక మండలి సభ్యులు ముచ్చెర్ల అంజనేయులు యాదవ్, సంతోష్, కూతురు నర్సింహా, గౌతమ్‌రెడ్డి, పుష్పలతలు పాల్గొని జూన్ 1న జరిగే అమ్మవారి కళ్యాణోత్సవం గురించి చర్చించుకున్నారు.




ఐఐటి హైదరాబాద్ ప్రవేశ ద్వారం

## మెరుగైన ర్యాంకు సాధించిన ఐఐటి హైదరాబాద్

**సంగారెడ్డి బ్యూరో జూన్ 20, ప్రభాతవార్త :** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్(ఐఐటిహెచ్) క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో మెరుగైన స్థానంతో గ్లోబల్ అకడమిక్ ల్యాండ్ స్కేప్‌లో దూసుకుపోతుందని ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 664 యొక్క ప్రత్యేకమైన గ్లోబల్ ర్యాంక్‌ను సాధించిందని అన్నారు. ఇది గత సంవత్సరం 681690 ఉన్న స్థానం నుండి గణనీయమైన పెరుగుదలని అన్నారు. ఐఐటి హైదరాబాద్ సైటేషన్ పర్ ఫ్యాకల్టీలో టాప్ 10 శాతం గ్లోబల్ ఇన్స్టిట్యూట్‌లలో స్థానాన్ని సంపాదించుకుందని ఆయన అన్నారు.

## ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



మంజూరు పత్రాలు అందజేస్తున్న టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కలను నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉందని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు శుక్రవారం సంగారెడ్డి మున్సిపాలిటీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పాత్రలు అందించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం గురించి మాటలతోనే కాలం గడిపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతలతో నిరూపిస్తుందని గుర్తు చేశారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ పీడీ చలపతిరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ్మ, డిప్యూటీ ఈఈ ఇంతియాజ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ తోపాజి, కూన సంతోష్, బొంగుల రవి, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి సన్మానం



మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

**సిద్దిపేట రూరల్, జూన్ 20,ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సిద్దిపేటలో శుక్రవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి అనంద్, ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర జెఏసి చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నమల్ల యాదగిరి, డివిజన్ కమిటీ అధ్యక్షులు పోతుల నర్సింహులు, జిల్లా కమిటీ కార్యదర్శి పోతుల రాజమల్లు, కమిటీ సభ్యులు గుండాల సాయిబాబా, కేశవరాజు, సంతోష్, బిక్షపతి, కపిల్‌రెడ్డి, రాజేష్,నవీన్, బాల్‌రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం

**కొండపాక, జూన్ 20, ప్రభాతవార్త :** కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, చెరువులు, కాలువలు పూడిక తీయించాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వెలికట్టలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన డిప్యూటీ తహసీల్దార్ లావణ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెరువుల కింద, గొలుసు కట్టు కాలువల్లో పేరుకుపోయిన పూడికను తీయించాలన్నారు. చెరువులను, చెరువు కాలువలను, గ్రామ కంఠం భూములను ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కబ్జాలు చేస్తున్నరన్నారు. కబ్జాలకు గురవుతున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేదలకు పంచాలని లేదా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాలని అయన సూచించారు. వెలికట్ట గ్రామ ఊర చెరువు మత్తడిని నూతనంగా నిర్మించాలని కోరారు. వర్షపు నీరు వృదాపోతుందని, దాంతో చెరువుకు గండిపడి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువు మత్తడిని మార్చి చెరువుకు చివరి భాగాన కట్టలన్నారు.

## హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**హుస్నాబాద్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ కొండి సప్తరుషి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమాదేవి, కోశాధికారిగా డాక్టర్ సందీప్, గౌరవాధ్యక్షులు డాక్టర్ అక్కు శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ తిరుపతి, డాక్టర్ ధర్మలతోపాటు 15 మంది వైద్యుల బృందంతో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



డాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

# పేదల సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

**రూ.200 కోట్లతో గజ్వేల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు హామీ**
**-2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ**
**-మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



మాట్లాడుతున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**గజ్వేల్, జూన్ 20 (ప్రభాతవార్త):** ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బింగి ఎల్లయ్య గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం సిఎం రేవంత్‌రెడ్డి కంకణబద్ధులై ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఏనాడూ అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని, నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. సుమారు 900 కోట్ల రూపాయలు సిఎం రిలీఫ్‌ఫండ్ కింద ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి గజ్వేల్ నియోజకవర్గంలో సైతం 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తున్నామని, అందులో భాగంగానే రూ.13వేల కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ కల్పించిందన్నారు. వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో చౌకధర దుకాణాల ద్వారా ఒకేసారి మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మరో వారం పది రోజుల్లో రైతులందరికీ రైతు భరోసా సహాయం తమ ఖాతాల్లో వేస్తామన్నారు. సొంత ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా పేద ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. రూ.5 లక్షలతో 600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ ఇల్లును నిర్మించుకోరాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహాలను 2వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. సిద్దిపేట జిల్లాలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే నేను సిఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, హౌజింగ్ పిడి దామోదర్‌రావు, గజ్వేల్, వంటిమామిడి, కుకునూర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, విజయ మోహన్, విరూపాక్ష శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



వివరాలు తెలుసుకుంటున్న సిఎస్ రామకృష్ణారావు

**రంగారెడ్డి అర్బన్, జూన్ 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ చుట్టుపక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల అభివృద్ధిని పరిశీలించుటకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ఈ పర్యటన ఉద్దేశమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, సంబంధిత శాఖల సెక్రటరీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని గ్రామాలు ఓఆర్ఆర్ అవతలివైపు, ఓఆర్ఆర్ పక్కనగల గ్రామాలు, జిహెచ్ఎంసిలో విలీనమైనందున ఆయా గ్రామాల మౌలిక సదుపాయాలు ఏమేరకు అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవటానికి ఈ మున్సిపాలిటీని సందర్శిస్తున్నానని ముందుగా నేడు శంషాబాద్ మున్సిపాలిటీని సందర్శిస్తున్నట్లు తెలిపారు. తాగు నీటి సౌకర్యం సమీక్షించగా దానిపై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలలో పైప్ లైన్లను వేయాలని అందుకు సంబంధించిన ఎస్టిమేట్లను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగిందని, జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరతలేకుండా కావలసిన నిధులను గ్రామపంచాయతీలకు, మునిసిపాలిటీలకు విడుదల చేస్తున్నట్లు వివరించారు. తదుపరి ముఖ్య కార్యదర్శి పన్ను వసూళ్లలో ఈ సంవత్సరము 23 శాతంఅతి తక్కువగా చేయడంపై లక్ష్యాలను అధిగమించాలని, కొత్తఇళ్ల అసెస్మెంట్‌లను చేయించి మున్సిపాలిటీల ఆదాయం పెంచాలని అధికారులకు సూచించారు. పారిశుధ్యం నిర్వహణ ఏ విధంగా ఉందని, ప్రజలనుండి సమస్యలు రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. మున్సిపల్ పరిధిలో విద్యుత్ దీపాలు వార్డుల్లో నాలాల శుభ్రత తదితరఅంశాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పని చేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచించారు. అనంతరం కొత్వాల్ గూడాలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండిఏ ఎకో పార్కును సందర్శించి అక్కడి పక్షుల పార్కులోని వివిధ దేశాల పక్షులు, గార్డెనింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని నిర్వాహకులకు తెలియజేశారు. తదుపరి రాజేంద్ర నగర్ బుద్వేల్‌లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ పర్యటనలో రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇలంబర్తి, హెచ్ఎండిఎ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డిఓ వెంకట్‌రెడ్డి, పీడి హౌసింగ్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**శామీర్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త :** అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వటం జరిగిందని, త్వరగా నిర్మించుకుని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ సూచించారు. శుక్రవా రం మూడుచింతలపల్లి మండలంలోని నారాయణపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆయన అధికారులతో, నాయకులతో కలిసి భూమిపూజ చేసి ముహూర్తం చేశారు. నారాయణపూర్‌లో 8 ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులకు ముహూర్తం చేశారు. ఈసందర్భంగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్ మాట్లాడుతూ పేదల ఆశలు నెరవేర్చటానికి సిఎం రేవంత్‌రెడ్డి పక్కా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు ఇచ్చారని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఆశయసాధనకు పేదలకు పక్కాఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపిఓ మంగతాయారు, మాజీ వైస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు యు.రాంచందర్, మాజీ ఎంపిటిసి అఖిలేశ్‌రెడ్డి, నాయకులు గుర్రం బస్వారెడ్డి, దోసకాయల వెంకటేశ, బండి జగన్నా థం, దామోదర్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, రత్నాల మహేశ్, తుంకి రమేశ్, కీసరి భానుచందర్, సంజీవ, నర్సింహ్మా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**శామీర్‌పేట, జూన్ 20, ప్రభాతవార్త :** మజీద్‌పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని ఆనంద్‌కు వైద్య సేవల కోసం ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావటంతో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి చెక్కును అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ రూ. 31,500 మంజూరు కావటంతో ఆ చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచు,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ కోదండరామస్వామి వార్షికోత్సవ పూజలు

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామ కళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవస్థానంలో 30వ వార్షిక మహోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీసీతా సమేత కళ్యాణ కోదండ రామస్వామి వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మశ్రీ గబ్బిట కాశికోటేశ్వరశర్మ బ్రహత్వంలో అర్చకుల మంత్రోచ్చరాల మధ్య మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి దంపతులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శుక్రవారం ప్రాత కాలపూజ, నవ కలశములతో అభిషేకం, మూలమంత్ర హోమం, శాంతి కళా హోమం, శ్రీకళ్యాణ కోదండరామస్వామి శాంతి కళ్యాణం, మహాపూర్ణాహుతి, ధ్వజా ఆరోహణం, అవభృథము, మహాదాశీర్వచనము తదితర పూజలు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసి అర్చకులను చైర్మన్ సత్కరించారు.

## కేంద్రం ఆపరేషన్ కగార్‌ను ఆపాలి: ధర్మేంద్ర

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిర్వహించడం అన్యాయమని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో శుక్రవారం ఏఐవైఎఫ్ ఘట్‌కేసర్ మండల సమితి ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఛలో రాజభవన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగంగానే ఆపరేషన్ కగార్‌ను చేపట్టారని పేర్కొన్నారు. మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, ఘట్‌కేసర్ మండల సమితి కార్యదర్శి సంపంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, ఘట్‌కేసర్ మండల కార్యవర్గసభ్యులు శివకుమార్, వెంకటేశ్, చెన్నయ్య, అంజి, శ్రీను, పద్మ, పద్మశ్రీ పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ల కథ కంచికేనా ?

**-ముందుకు సాగని విచారణ**
**-తప్పించుకుంటున్న సూత్ర, పాత్రధారులు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ కథ కంచికి చేరిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత నెల పెద్ద సంఖ్యలో ఇల్లీగల్‌గా ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగినట్లు 'వార్త' దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. అందుకు స్పందించిన ఉన్నతాధికారులు ఇద్దరు ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్లపై వేటు వేశారు. అక్రమంగా చేపట్టిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను హోల్డ్‌లోపెట్టారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఈప్లాట్ల క్రయవిక్రయాలను నిలిపివేశారు. పెద్ద ఎత్తున అమ్యామ్యాలు ఇచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకున్న రియల్ వ్యాపారులు పరేశాన్ అయ్యారు. పైగా ప్లాట్లు కొనుగోలు చేసిన వినియోగదారులకు పిడుగుపాటుగా మారింది. ఈ డాక్యుమెంట్లను రద్దు చేయాలని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వరకూ వెళ్లారు. అయితే, ఈ డాక్యుమెంట్లను రద్దు చేయాలా, లేక భారీగా పెనాల్టీ విధించాలా అనేకోణంలో ఉన్నతాధికారులు యోచించారు. అక్రమాలు జరిగి సుమారు రెండు నెలలు గడుస్తున్నా విచారణ మాత్రం ముందుకు సాగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ల వెనక వివిధపార్టీల నాయకులు, పలువురు డాక్యుమెంట్ రైటర్లు ఉన్నారని సస్పెండ్‌కు గురైన ఇద్దరిలో ఓ ఉద్యోగి ఉన్నతాధికారుల ముందు వాపోయినట్లు సమాచారం. వారందరిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వారి బండారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బయటపెడతానని స్పష్టం చేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. తాండూరుకు చెందిన రియల్టర్లు, ఆయా పార్టీల నేతలు హైదరాబాద్‌కు వెళ్లి సదరు బాధిత ఉద్యోగిని బుజ్జగించినట్లు తెలిసింది. త్వరలో సస్పెన్షన్ ఎత్తివేయిస్తామని కూడా మాట ఇచ్చినట్లు సమాచారం. ఈ తతంగం తెలిసిన ఓ అధికారి కూడా విచారణ నివేదికను నీరుగార్చుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. త్వరలో తాండూరుకు రెగ్యులర్ రిజిస్ట్రార్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇక్కడ ఉన్న ఒత్తిళ్లను తట్టుకోవడం కష్టమని భావించిన పలువురు రిజిస్ట్రార్లు తాండూరుకు వెళ్లలేమని స్పష్టంచేసినట్లు అధికారవర్గాల సమాచారం. ఇంత జరిగినా తాండూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు చుట్టూ ఇంకా పలువురు మధ్యవర్తులు తిరుగుతూనే ఉన్నారు. కొత్తగా మరి కొన్ని ఇల్లీగల్ డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్న యోచనలో ఉన్నారని తెలుస్తున్నది.



తిమ్మారెడ్డిపల్లిలో భూ భారతి దరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

## రైతులు సంతోషంగా ఉంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్**

**కొండపాక, జూన్ 20, ప్రభాతవార్త :** భూ భారతి చట్టం ద్వారా రైతులు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిమ్మారెడ్డిపల్లిలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు అయన హాజరై రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణి స్థానంలో భూ భారతి చట్టం రావడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులు సంతోషంగా ఉండడం చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని మండి పడ్డారు. అనంతరం తహసీల్దార్ వై. శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 728 దరఖాస్తులు వచ్చినట్లు అయన తెలిపారు. సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, అకారం సరోజ, శ్రావణి, బ్రహ్మం, నర్సింలు, నాగరాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి భాను, సంతోష్, కిషన్, మనోజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ధర్నాతో దిగివచ్చిన అధికారులు



ధర్నా చేస్తున్న భూనిర్వాసితులు, బిజెపి నాయకులు

**ములుగు, జూన్ 20 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ భూనిర్వాసితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీలు వెంటనే అందజేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రమైన ములుగు తహసీల్దార్ కార్యాలయం ముందు భూనిర్వాసితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రాత్రి మండల పరిధిలోని తునికిబొల్లారం ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామానికి చెందిన దాచారం అనిల్ ఆత్మహత్య చేసుకున్నాడని, నిర్వాసితుడి కుటుంబానికి ప్యాకేజీ అందక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొండపోచమ్మ భూనిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలు వెంటనే అందజేయాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు బాధిత కుటుంబసభ్యులు, భూనిర్వాసితులతో కలిసి అధికారులను కార్యాలయంలోకి పోనివ్వకుండా ధర్నా నిర్వహించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తహసీల్దార్ ఆరీఫా తీసుకుపోగా, ఎంపి రఘునందన్‌రావు సైతం కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడడంతో నెలరోజుల వ్యవధిలో నిర్వాసితులకు ప్యాకేజీలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అధికారుల మాటను నమ్మలేమని మాకు రాతపూర్వకంగా ఇవ్వాలని కోరడంతో తహసీల్దార్ ఆరీఫా రాతపూర్వకంగా బిజెపినాయకులకు రాసిచ్చారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి



గోడపత్రిక విడుదల దృశ్యం

**పెద్ద శంకరంపేట, జూన్ 20, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వివిధ రకాల సైబర్ క్రైమ్ల వల్ల ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారో వివరించారు. అదేవిధంగా మోసపోకుండా ఉండేందుకు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైమ్‌ల వల్ల డబ్బులు పోగొట్టుకుంటే ఏ విధంగా ఫిర్యాదు చేయాలో తెలిపారు. ఈ వాల్ పోస్టర్లను మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలకు కనిపించే విధంగా, అవగాహన కలిగే విధంగా అంటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ సిఐ రేణుక, ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్ , ఏఎస్ఐ చంద్రమోహన్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

**రామాయంపేట, జూన్ 20, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో.. ఇల్లు మంజూరు అయిన కస్తూరి రజిత భర్త యాదగిరి పూజ చేశారు. 6వ వార్డు వారు 5వ వార్డు లోని మల్లన్న దేవాలయం వద్ద ఉన్న తమ ప్లాట్ లో భూమి పూజ చేయటం జరిగింది. ృకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రభాతరావు,రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, సుందర్ సింగ్, 6వ వార్డు అధ్యక్షులు అల్లాడి వెంకటేష్, 5వ వార్డు అధ్యక్షులు రెవెల్లి వినయ్ సాగర్, చింతలు స్వామి, పోచమ్మల గణేష్, ప్రసన్న మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్తల కంట్లం గౌరీశంకర్ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్ 971 లో ఆలయానికి చెందిన 2-31 ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఆలయానికి తూర్పు వైపున ఉన్న 300 గజాల స్థలాన్ని కొందరు ఆక్రమించి ప్రహారిగోడ నిర్మించారని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయానికి ఉత్తర వైపు నుంచి వైకుంఠ ధ్వారం నుంచి భక్తులు స్వామిని దర్శించుకోవడం అనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఈదారి గుండా భక్తులు రావడానికి స్థలం లేదని పక్క భూమి యాజమానులు 5 అడుగుల స్థలం వదిలిపెడితే భక్తులుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అధికారులు విచారణ జరిపి ఆక్రమణకు గురైన ఆలయ స్థలాన్ని కాపాడి ఉత్తర ప్రవేశద్వారానికి స్థలం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్తలు గౌరీశంకర్‌తో పాటు శివకుమార్, నరేశ్, ప్రదీప్‌కుమార్ తదితరులు కలెక్టర్‌ను కోరారు.



బోరంచ నల్లపోచమ్మ ఆలయ హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

## నల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ. 8 లక్షలు

**మనూర్, జూన్ 20, ప్రభాతవార్త:** మండలపరిధిలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. హుండీ ఆదాయం 8లక్షల 52వేల 769 రూపాయలు వచ్చినట్లు ఈఓ శివ రుద్రప్ప తెలిపారు. ఉదయం ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి హుండీని లెక్కించామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మల్లయ్య, నర్సాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస్, ఎస్ఐ కోటేశ్వర్‌రావు, ఎఎస్ఐ గోవింద నాయక్, పంచాయితీ కార్యదర్శి సంతోష్, అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామి, ఆలయ సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రచ్చబండ



కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల జూన్ 20 ప్రభాతవార్త:** బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గుప్తా, ఉమ్మడి జిన్నారం మండల మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ గుమ్మడిదల మండల కమిటీ కోఆర్డినేటర్ వీరారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూమండలంలోగల ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం గురించి వివరించారు. మండలంలో గల రోడ్డు భద్రతల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి ఉదయ్‌కుమార్, గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి తుజాల్పూర్ రాజు, మండల ఉపాధ్యక్షులు సంజీవ, మండల పదాధికారులలో ముఖ్య సభ్యులు కానుకుంట ముత్యాలు, రామ్‌రెడ్డి బాయ్ గ్రామ బూత్ అధ్యక్షులు, నాయకులు జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుమైలారంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్



ఎద్దుమైలారంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రైతులు

**కంది, జూన్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎద్దుమైలారం గ్రామంలో శుక్రవారం రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. శిబిరానికి చేరుకున్న 60 మంది రైతులతో ఏఈఓ లోహిత, బిటిఎం బీనాలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేసుకునేలా తమ వంతు సహకారం అందచేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని డిఏఓ కె శివప్రసాద్, ఏడిఏ కె వెంకటలక్ష్మి, ఏఓ శ్రీనివాస్‌గౌడ్‌లు పర్యవేక్షించారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను చేయించుకుని లబ్దిపొందాలని రైతులకు సూచించారు.

## జడ్పీహెచ్ఎస్‌లో పరిశుభ్రతపై కార్పొరేటర్ అవగాహన



జడ్పీహెచ్ఎస్‌లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 20, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పెద్ద స్కూల్)లో పరిశుభ్రతపై ఎంటమాలజీ శాఖ ద్వార కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ అవగాహన కల్పించారు. దోమకాటుతోనే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలుతాయని, అందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని సూచించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పుష్పనగేష్ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు దోమలతెరను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏఎంఓహెచ్ విజయమోహన్, ఎసెస్ పవన్, ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ రాథోడ్, ఉపాధ్యాయులు, జిహెచ్ఎంసి, ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**పుల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను ఆర్జిస్తున్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం పాఠ్యపుస్తకాలను అందేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. అవనీస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో (ఎంపిసి, బైపిసి, సిఈసి, హెచ్ఈసి తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందుకునేందుకు ధరఖాస్తులు చేసుకునేందుకు కళాశాలలో సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శిరీష, రమేష్, సతీష్, ఆనంద్, పాల్గొన్నారు.

## ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

**కంగ్టి, జూన్ 20, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ది అధికారిగా శుక్రవారం ఎం. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఎంపిడిఓగా సేవలందించిన సత్తయ్య కొండాపూర్ మండలానికి బదిలీపై వెళ్లగా ఎం శ్రీనివాసులు ఎంపిడిఓగా బాధ్యలు స్వీకరించారు. ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం శ్రీనివాసులను ఎంపిఓ సుబాష్, కార్యాలయ సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.



ఎంపిడిఓ శ్రీనివాసులను సన్మానిస్తున్న అధికారులు

# త్వరలో గండిగూడెంలో ఫంక్షన్ హాల్ ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, జూన్ 20 ప్రభాతవార్త :** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని గండిగూడెంలో ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను త్వరలో ప్రారంభించినున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, అధికారులతో కలిసి ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో ప్రజలందరికీ ఉపయోగపడేలా దీనిని తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. సుల్తాన్‌పూర్, దాయర, వడకపల్లి, జానకంపేట, తదితర గ్రామాల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహది శుభకార్యాలు



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ ప్రజాప్రతినిధులు

నిర్వహించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్ సమీపంలో నిర్మిస్తున్న గ్రామదేవతల ఆలయాలను పరిశీలించారు. త్వరలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సుల్తాన్ పూర్ మల్లన్న గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



సాకి చెరువు వద్ద పనులను ప్రారంబించిన ఎమ్మెల్యే జిఎంఆర్

## ప్రణాళికాబద్దంగా సాకి చెరువు అభివృద్ధి : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జూన్ 20, ప్రభాతవార్త:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 7 కోట్లతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మత్స్యకార సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే తనిఖీ



మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో అన్నిరరాల సౌకర్యాలు అందుతాయని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు జక్కపల్లి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీని మధ్యాన్న భోజన సమయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి సందర్శించారు, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తునారో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థులకు స్కూలు యాజమాన్యానికి ఎటువంటి రుసుము..డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం నుండి పంపిణీ చేసే స్కూల్ యూనిఫాం ను తీసుకోవాలని ఎమ్మెల్యే సునితారెడ్డి సూచించారు ఆమె వెంట నర్సాపూర్ బారాసా సీనియర్ నాయకులు సత్యం గౌడ్ షేక్ హుస్సేన్, చిరివేళ్ళ ప్రసాద్ ,నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, తంగేడుపల్లి ఆంజనేయులు, పిల్లి ఆనంద్ , శివ కుమార్ ,శ్రీనివాస్ రెడ్డి ,జితేందర్ రెడ్డి, పటేల్ రాంచంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, గడ్డి జగన్, వంజరి శివకుమార్, విఠల్ గుప్త, కృష్ణా గౌడ్, శంకర్ గౌడ్ , గడ్డి ఆగమయ్య, మన్నె శ్రీనివాస్, మన్నె మురళి, యువ నాయకులు భరత్, రవితేజా రెడ్డి, తలారి శేకులు తదితరులు వున్నారు

## అందరూ సహకరిస్తేనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి

**కొమురవెల్లి, జూన్ 20, ప్రభాతవార్త :** అందరూ సహకరిస్తేనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్ ప్రభుత్వ పాఠశాలకు రూ. 30 వేలతో సీసీ కెమెరాలు, జియో వైఫైని శుక్రవారం అందజేసి మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఐటి వివిధశాఖలలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి అందరం సహకారం అందిద్దామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జంగా శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్‌నర్సయ్య, మాజీ ఎంపిపి వైస్ ప్రెసిడెంట్ రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి, మల్లయ్య, సాయిలు, ఎల్లయ్య, రమేష్, సుధాకర్, నర్సింలు, కనకయ్య, రవీందర్, నరిసింహులు, బాలచందర్, గోరెమియా, యాదయ్య, బహదూర్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ అందజేసిన రాజు

**గజ్వేల్ టౌన్, జూన్ 20 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిహెచ్. రాజు శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా పాఠశాలకు మైక్‌సెట్‌తో పాటు 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కమిటి సభ్యులను సన్మానిస్తున్న డాక్టర్లు

## చేర్యాలలో ఐఎంఎ నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల, జూన్ 19, ప్రభాతవార్త :** చేర్యాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయా ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు సమావేశం నిర్వహించుకుని కమిటీని నియమించుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏదెల్లి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తుంగ రఘునందన్‌రానా, కోశాధికారిగా డాక్టర్ కాశెట్టి మంజుల ఎన్నికయ్యారు. డాక్టర్లు (సభ్యులు) తుంగ శ్వేత, శ్రీవాత్సవ, సతీష్, బాలకృష్ణ, సాయితేజ ఉన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు



స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జూన్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకుల ఆశీర్వాదం తీసుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రుపల మహేష్, ఆలయ సూపరింటెండెంట్ రాములు, గజ్జె వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజు

**కొమురవెల్లి, జూన్ 20, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో ఏదైనా కేసు నమోదైతే ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదని ఎస్ఐ రాజు అన్నారు. కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు స్టేషన్ ఫంక్షన్ నిర్వహించే విధులు, రికార్డ్సు, కేసుల నమోదు, పోలీసుల విధులు, ప్రజల రక్షణకు తీసుకుంటున్న చర్యలు, సిసి కెమెరాల పనితీరు తదితర అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి....

**పాపన్నపేట, జూన్ 20, ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏఎంవీఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. నార్సింగి, పాపన్నపేటలో కలిపి మొత్తం ఐదు బస్సులను తనిఖీ చేసి బస్సుల ధ్రువపత్రాలను పరిశీలించారు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలను సరిగా ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.




బస్సులు తనిఖీచేస్తున్న దృశ్యం




న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి సౌజన్య

## భరోసా కేంద్రంలో న్యాయ అవగాహన సదస్సు

**సంగారెడ్డి టౌన్, జూన్ 20, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు శుక్రవారం సంగారెడ్డిలోని భరోసా కేంద్రంలో సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.సౌజన్య న్యాయంపై అవగాహన కల్పించి బాధితులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి సౌజన్య మాట్లాడుతూ ఫోక్సో చట్టం, గృహ హింస చట్టం, వరకట్న చట్టం, బాధిత తల్లిదండ్రులకు, బాధితులకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలకు సంబంధించిన కేసులను త్వరితంగా పరిష్కరించేలా చూడాలని సూచించారు. బాధితులకు ఉచితంగా న్యాయ సహాయం చేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సందర్శించి బాధితులు ఉచిత న్యాయ సహాయం అందుకోవాలని ఆమె సూచించారు.

## భూభారతితో ధరణి అవకతవకలు దూరం

**సదాశివపేట, జూన్ 20, ప్రభాతవార్త:** భూభారతితో ధరణి లోని అవకతవకలు దూరం అవుతాయని టిజిఐ ఐ సి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివపేట మండలం పెద్దాపూర్ లో భూభారతి కార్యక్రమం నిర్వహించారు ధరణిలో జరిగిన సమస్యలు తొలగిపోవడానికి భూభారతిని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ధరణి సమస్యలతో రైతుల భూముల్లో అవకతవకలు జరగాయన్నారు. దీనితో రైతులు ఐదు సంవత్సరాలుగా బాధపడ్డారన్నారు. భూభారతి ద్వారా రైతుల సమస్యలు తొలగిపోతాయని ముఖ్యమంత్రి భూభారతి పోర్టల్ తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, నాయకులు సత్యనారాయణ, కంది కృష్ణ, బిక్షపతి, సదశి పేటలో జరిగిన భూ భారతి కార్యక్రమం లో డిప్యూటి తహసీల్దార్ బాలరాజ్, జూనియర్ అసిస్టెంట్ అనంతయ్య, పి వెంకట్రావు రవీందర్, జైపాల్, రామ్ రెడ్డి, నారాయణ రెడ్డి, విశ్వేశ్వర్, ఆశ, అంజన్న, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**సదాశివపేట, జూన్ 20(ప్రభాతవార్త):** సదాశివపేట మండలం పెద్దపూర్ లో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శుక్రవారం నాడు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరస్వతి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కంది క్రిష్ణ, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, బిక్షపతి, అరుణ్, కొమరయ్య, సందీప్, మోహన్ పాల్గొన్నారు.

## మామిడిపల్లి పంచాయతీని డిపివో తనిఖీ

**కంది, జూన్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ సందర్శించారు. గ్రామంలోని నర్సరీని, వైకుంఠధామాన్ని, సెరిగేషన్ షెడ్‌ను పరిశీలించి పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. వర్షాకాలం ఆరంభం అయినందున గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ కార్యాదర్శులకు సూచించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీధర్ స్వామిలు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చౌటకూరు, జూన్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాల సభ్యులకు పీఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పార్కుల రాంరెడ్డి శనివారం ఆర్థిక సహాయం అందేశారు. గ్రామానికి చెందిన పంతులు లక్ష్మమ్మ, చందంపేట బిక్షపతి, డాకొల్ల అంజమ్మ, అవుసలి విజయలక్ష్మి, అతినారం పుష్పమ్మలు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు. మృతుల కుటుంబాల పేదరికంలో ఉండటంతో కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు పీఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పార్కుల రాంరెడ్డి ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున రూ. 50 వేల అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామ అధ్యక్షులు పర్కుల రమేష్, నాయకులు కైసర్, ఆగమయ్య, రఘు, కొల్కూరి మొగులయ్య, మంగలి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



మదూర్ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట, జూన్ 20, ప్రభాతవార్త:** యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి అన్నారు. మదూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ముందస్తు యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యాయమ ఉపాధ్యాయులు డా. అల్లి నరేష్ విద్యార్థులచే సూర్య నమస్కారాలు, ఆసనాలు, ప్రాణాయామం చేయించి వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సారా రాములు, అల్లం ఆంజనేయులు, శివకుమార్, ప్రమోద్, శ్రీనివాస్, రాజు, దశరథం, పవన్ కుమార్, ఉమాకాంత్, నరేందర్, జరీనాలు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం : నంగునూరి సత్యనారాయణ

**గజ్వేల్ టౌన్, జూన్ 20 (ప్రభాతవార్త):** అన్నదానం మహాదానమని నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద నంగునూరి చంద్రకళ వర్ధంతి సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇటిక్యాల మాజీసర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, మల్యాల భద్రయ్య, కాశీనాథ్, సిరిపురం సత్యనారాయణ, ఉప్పల కృష్ణమూర్తి, గందె సంతోష్, నంగునూరి దేవయ్య, శశి, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**చిన్నశంకరంపేట, జూన్ 20, ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో దామోదర్, గృహ నిర్మాణ ఏఈ లోకేష్, కాంగ్రెస్ నాయకులు పోతరాజు జనార్ధన్‌లు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇల్లు లేని వారిని గుర్తించి లబ్దిదారులుగా ఎంపిక చేసి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ ఎంపీపీ అరుణ, ప్రభాకర్, సంఘని సంజీవులు, శ్రీను, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణగౌడ్, నీలం సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



మిర్జాపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలం రుస్తుంపేట్, అధ్మాపూర్, అహ్మద్‌నగర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ అప్పట్లో గరీభి హటావో అని పేదలకు ఇండ్ల స్థానాలు పంచి, ఇండ్లు కట్టించారు అని గుర్తుశారు. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేస్తున్నాం అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్‌నాయక్, లలితనర్సింగ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, రుస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తరుణ్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మహిళా నాయకురాలు వినోద, మేఘమాల, రాజు, రాజేందర్, మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొనారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు